క్లుప్తంగా

నూతన కార్యవర్గం ఎన్నిక

మోత్కూరు : మోత్కూరు మున్సిపల్ కేంద్రంలో న్యూ లారీ, డీసీఎం అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని బుధవారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా సోమ నరేందర్, ప్రధాన కార్యదర్శిగా ఎండీ.మదార్, కోశాధికారిగా ఎండీ.జహంగీర్, ఉపాధ్యక్షులుగా అయిలయ్య, ఖయ్యూం, టి.శ్రీశైలం, సహాయ కార్యదర్శులుగా ఎండీ.జానిపాష, హెచ్.శ్రీను, నాగరాజు, మహేష్, ఎండీ.సలీమ్, నర్సిరెడ్డి, వెంకట్‌రెడ్డి, సోమేష్, అబ్బాస్, నర్సింగరావు, జహంగీర్, వెంకటేష్, శ్రీను, బబ్లూ, నర్సింహఎన్నికయ్యారు.

నాన్ టీచింగ్ వర్కర్లను రెగ్యులరైజ్ చేయాలి

భువనగిరిటౌన్ : కేజీబీవీలో పని చేస్తున్న నాన్ టీచింగ్ వర్కర్లకు కనీస వేతనం రూ. 26 వేలు ఇచ్చి రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేస్తూ ఐఎఫ్‌టీయూ ఆధ్వర్యంలో బుధవారం అదనపు కలెక్టర్ డి.శ్రీనివాస్‌రెడ్డికి వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జనార్దన్, రఫియా, విజయ, పద్మ, పార్వతమ్మ, ఫరీదా, భారతమ్మ, స్వరూప, ఉమా, మమత, సుమతి పాల్గొన్నారు.

మైక్ సెట్ బహూకరణ

బొమ్మలరామారం : మండలంలోని మల్యాల గ్రామంలోని కేజీబీవీ పాఠశాలకు బుధవారం ఎంపీటీసీ కుర్మిండ్ల అనితా ఈశ్వర్ గౌడ్ మైక్ సెట్‌ను బహూకరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ చిమ్ముల సుధీర్ రెడ్డి, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు పోలగాని వెంకటేష్ గౌడ్, కుర్మిండ్ల ఈశ్వర్ గౌడ్, జూపల్లి భరత్ కుమార్, కట్టా శ్రీకాంత్ గౌడ్,బోనంకూర మల్లేష్, ఊట్ల నగేష్ తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రానికి కుర్చీలు, బెంచీలు

వలిగొండ : మండలకేంద్రంలోని అంగన్‌వాడీ కేంద్రానికి బుధవారం లయన్స్ క్లబ్ ఆఫ్ వలిగొండ ఆధ్వర్యంలో కుర్చీలు, బెంచీ లు బహూకరించారు. కార్యక్రమంలో ఐటిపాముల రవీందర్, వనుమాటి మురళీధర్ రెడ్డి, కీసర దేవయ్య, శ్రీనివాసచారి, రాపోలు శ్రీనివాస్, కీర్తి రమేష్, రచ్చ శ్రీనివాస్, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

నాయీ బ్రాహ్మణులు ఆర్థికంగా ఎదగాలి

యాదగిరిగుట్ట: నాయీ బ్రాహ్మణులు ఆర్థికంగా ఎదగాలని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి బీర్ల అయిలయ్య అన్నారు. యాదగిరిగుట్ట పట్టణంలోని నాయీ బ్రాహ్మణులకు బీర్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో బుధవారం షేవింగ్, కటింగ్ కిట్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ చీర శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

పీఆర్‌టీయూ డైరీ ఆవిష్కరణ

వలిగొండ : మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో పీఆర్‌టీయూ డైరీని బుధవారం ఆ సంఘం నాయకులు ఆవిష్కరించారు. అనంతరం పీఆర్‌టీయూ మండల అధ్యక్షుడు పసల విజయానంద్ అతడి సోదరుడు పసల సంపత్ కుమార్ జ్ఞాపకార్థం మండలంలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు టై ,బ్యాడ్జ్,బెల్ట్ లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీడీఓ గీతారెడ్డి, తహసీల్దార్ గణేష్ నాయక్, ఎంఈఓ శ్రీధర్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎండీ అలీ, చంద్ర శేఖర్,యాదయ్య, విజయ్ కుమార్, హసీఫ్ అహ్మద్, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

మోటకొండూర్: సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జాగృతి కళాబృందం ఇంచార్జ్ బండ్ల కృష్ణ అన్నారు. మండల కేంద్రంలో బుధవారం సైబర్ నేరాలు, రోడ్డు ప్రమాదాలు, గంజాయి మందులు, బాల్య వివాహలపై, మైనర్ ప్రేమలు, సీసీ కెమెరాల ఆవశ్యకత ఆట, పాటలతో ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో యాదయ్య, తిరుమలరెడ్డి, మహేందర్ పాల్గొన్నారు.

జాతీయ విద్యావిధానాన్ని రద్దుచేయాలి

బొమ్మలరామారం : నూతన జాతీయ విద్యావిధానాన్ని రద్దు చేయాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర మాజీ అధ్యక్షుడు కల్లూరి మల్లేశం అన్నారు. మండల కేంద్రంలోని మోడల్ స్కూల్‌లో శుక్రవారం విద్యార్థులకు నిర్వహించిన సెమినార్‌లో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు లావుడియా రాజు నాయక్, సిల్వేరు మహేష్, శ్రీనివాస్, అఖిల్, యశ్వంత్ పాల్గొన్నారు.

డ్రెయినేజీ నిర్మాణ పనులకు శంకుస్థాపన

యాదగిరిగుట్ట: మున్సిపాలిటీ పరిధిలోని 6వ వార్డులో చేపట్టిన అండర్ గ్రౌండ్ డ్రెయినేజీ నిర్మాణ పనులకు బుధవారం మున్సిపల్ చైర్‌పర్సన్ ఎరుకల సుధాహేమేందర్‌గౌడ్, ఆ వార్డు కౌన్సిలర్ బిట్టు సరోజహరీష్‌తో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ మేడబోయిన కాటంరాజు, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు కళ్లెం కృష్ణ, రాజ్‌కోటి, బొజ్జ వెంకటేష్, శ్రీరాములు, కళ్లెం స్వాతి, బోదాసు నర్సింహ, రాజేష్, నర్సింహ పాల్గొన్నారు .

తరగతి గదిలోనే సమాజ నిర్మాణం

బొమ్మలరామారం : తరగతి గదిలోనే సమాజ నిర్మాణం జరుగుతుందని ఎంపీపీ చిమ్ముల సుధీర్ రెడ్డి అన్నారు. మండలంలోని తూంకుంటలో బుధవారం జరిగిన నలంద స్కూల్ 10వ వార్షికోత్సవ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని అకట్టుకున్నాయి. కార్యక్రమంలో ఎంపీడీఓ సరిత, సర్పంచ్ లక్ష్మి, ఎంపీటీసీలు ఏర్వ హేమంత్ రెడ్డి,నర్సింహులు, కరస్పాండెంట్ కిరణ్ కుమార్ రెడ్డి, చైర్మన్ భాస్కర్ గుప్త, ప్రిన్సిపాల్ రజిత తదితరులు పాల్గొన్నారు.

అధ్వానంగా ఆర్టీసీ బస్టాండ్

- శిథిలావస్థలో రామన్నపేట ప్రయాణికుల ప్రాంగణం
- పెచ్చులూడి పడుతున్న స్లాబు
- బస్టాండ్ ఆవరణలో పేరుకుపోయిన చెత్తాచెదారం



రీలింగ్ కూలి ఇనుప చువ్వలు తేలిన రామన్నపేట బస్టాండ్



బస్టాండ్ షాపింగ్ కాంప్లెక్స్ వెనుక నిలిచిన మురుగునీరు

రామన్నపేట : మండల కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ అధ్వానంగా తయారైంది. చిట్యాల–భువనగిరి రోడ్డు మార్గంలో రామన్నపేట మండల కేంద్రంలో 1982లో బస్టాండ్‌ను నిర్మించారు. ఈ బస్టాండ్ నుంచి నల్లగొండ, భువనగిరి వంటి పట్టణాలకు, యాదగిరిగుట్ట పుణ్యక్షేత్రానికి ప్రతి పదిహేను నిమిషాలకు ఒక బస్సులు రాకపోకలు సాగిస్తుండడంతో నిత్యం ప్రయాణికులతో రద్దీగా ఉంటుంది. బస్టాండ్ ఆవరణలో నిర్మించిన దుకాణాల నుంచి ప్రతి నెల రూ.3.50లక్షల ఆదాయం వస్తుంది. కానీ బస్టాండ్‌లో కనీస వసతుల కల్పించడంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారు. బస్టాండ్‌నుంచి వచ్చే ఆదాయంపైనే దృష్టిసారించిన అధికారులు సమస్యల పరిష్కారానికి, సౌకర్యాల కల్పనపై శ్రద్ధ చూపడం లేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి.

సమస్యల నిలయంగా..

40 ఏళ్ల క్రితం అప్పటి రవాణా సామర్థ్యానికి అనుగుణంగా బస్టాండ్ నిర్మించిన ఇప్పటికీ అవే వసతులతో కొనసాగుతోంది. ప్రస్తుత బస్టాండ్ భవనం శిథిలదశకు చేరి స్లాబు నుంచి పెచ్చులూడి పడుతున్నాయి. బస్టాండ్ ఆవరణలో ఏర్పాటు చేసిన ఏటీఎం ప్రదేశంలో పెచ్చులూడి పడి విద్యార్థులకు గాయాలైన సంఘటనలు ఉన్నాయి. భవనం ముందుభాగంలో రీలింగ్ పూర్తిగా కూలిపోయి ఇనుపచువ్వలు తేలాయి. ప్లాట్‌ఫాం ముందుభాగం పూర్తిగా ధ్వంసమైంది. బస్టాండ్ వెనుకభాగంలో పిచ్చి మొక్కలతో నిండిపోయి చెత్తాచెదారం పేరుకుపోయి కంపుకొడుతోంది. షాపింగ్‌కాంప్లెక్స్ నుంచి వస్తున్న మురుగునీరు బస్టాండ్‌కు సమీపంలో వచ్చి నిలిచిపోయి దుర్గంధం వెదజల్లుతోంది.

ఇబ్బంది పడుతున్నాం



బస్టాండ్ సమీపంలో ఉన్న మురుగుకాల్వ నుంచి వచ్చే దుర్గంధాన్ని భరించలేకపోతున్నాం. ఒక్కోసారి బస్టాండ్ ఆవరణలో నిల్చుని ఉండలేక బస్సులకోసం ఎదురు చూడాల్సి వస్తుండడంతో ఇబ్బంది పడుతున్నాం. ఆర్టీసీ అధికారులకు విన్నవించిన పట్టించుకోవడం లేదు.

– శ్యామల అంజమ్మ, ప్రయాణికురాలు

పెచ్చులూడి పడుతున్నాయి



బస్టాండ్ భవనం స్లాబు నుంచి పెచ్చులూడి పడుతున్నాయి. దీంతో బయపడి బస్సుకోసం బయట నిలబడాల్సి వస్తుంది. బస్టాండ్‌లో కనీస వసతుల కల్పించడంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారు. అధికారులు స్పందించి బస్టాండ్‌కు మరమ్మతులు చేయించాలని కోరుతున్నాం.

– కంబాలపల్లి సాయిచరణ్, ఇంటర్ విద్యార్థి

గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

- ప్రభుత్వ విప్ గొంగిడి సునీతామహేందర్ రెడ్డి



నూతన పంచాయతీ భవనాన్ని ప్రారంభిస్తున్న ప్రభుత్వ విప్, డీసీసీబీ చైర్మన్

యాదగిరిగుట్ట రూరల్ : గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం అని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే గొంగిడి సునీతామహేందర్ రెడ్డి అన్నారు. మండలంలోని మైలార్ గూడెంలో ఎస్‌డీఎఫ్ నిధులతో నిర్మించిన నూతన గ్రామ పంచాయతీ భవనాన్ని, సైదాపురం గ్రామంలో పాల సంఘం, గౌడ సంఘ భవనాలను డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డితో కలిసి బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం పాటుపడుతుందన్నారు. అన్ని రంగాల్లో ఆలేరు నియోజకవర్గం అభివృద్ధిలో ముందుకెళ్లేందుకు కృషి చేస్తున్నానన్నారు. ఈకార్యక్రమంలో ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ గడ్డమీది రవీందర్ గౌడ్, జెడ్పీటీసీ తోటకూరి అనురాధ, మదర్‌డెయిరీ చైర్మన్ లింగాల శ్రీకర్ రెడ్డి, సర్పంచ్‌లు కాదూరి రజిత శ్రీశైలం, బీర్ల శంకర్, ఎంపీటీసీ రేపాక మౌనిక, పాల సంఘం చైర్మన్ సిద్ధులు, గౌడ సంఘం అధ్యక్షులు క్రిష్ణ స్వామి, టీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు వెంకటయ్య, మల్లేష్, సోమిరెడ్డి, రంగారెడ్డి, సురేందర్ రెడ్డి పాల్గొన్నారు.

యువతలో ప్రతిభను వెలికి తీసేందుకే క్రీడా పోటీలు

యాదగిరిగుట్ట: యువతలో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసేందుకు క్రీడా పోటీలు ఉపయోగపడతాయని డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి అన్నారు. బుధవారం స్థానిక విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మండలం వంగపల్లిలో మహేంద్ర యువసేనా ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్రికెట్ ఫైనల్ మ్యాచ్ గురువారం జరుగుతుందని తెలిపారు. ఫైనల్ మ్యాచ్‌లో గెలిచిన జట్టుకు ప్రథమ బహుమతి రూ.1.50లక్షలు, రెండవ బహుమతి రూ.లక్ష ప్రైజ్ మనీ ఇవ్వనున్నట్లు తెలిపారు. సమావేశంలో మదర్ డెయిరీ చైర్మన్ శ్రీకర్‌రెడ్డి, ఏఎంసీ చైర్మన్ గడ్డమీది రవీందర్‌గౌడ్, వైస్ చైర్మన్ నాగరాజు,రాంరెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, వెంకటేష్ యాదవ్, రాజు, అజ్జు, మహేష్, అనిల్, నవీన్, మహేష్, నరేష్, సంతోష్ పాల్గొన్నారు.

ముగింపు వేడుకలకు రావాలని ఆహ్వానం

మహేంద్ర యువసేన ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రాష్ట్ర స్థాయి గ్రీస్ బాల్ క్రికెట్ పోటీల ముగింపు వేడుకలకు హాజరు కావాలని కోరుతూ రాష్ట్ర స్పోర్ట్స్ చైర్మన్ ఈడిగ ఆంజనేయ గౌడ్‌కు బుధవారం మహేంద్ర యువసేన సభ్యులు ఆహ్వాన పత్రిక అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్గనైజర్స్ కప్పల నరేష్, కానుగు రాజీవ్ గౌడ్, కందుల గోపీక్రిష్ణ, కానుగు భరత్ తదితరులున్నారు.

వైభవంగా మల్లికార్జునస్వామి కల్యాణం



రామన్నపేట : కల్యాణం జరిపిస్తున్న అర్చకులు

రామన్నపేట : మండలకేంద్రంలో శ్రీ భ్రమరాంబ సమేత మల్లికార్జునస్వామి కల్యాణ మహోత్సవాన్ని బుధవారం వైభవంగా నిర్వహించారు. ఎలుకరాజుల భిక్షపతి, బెక్కం నిఖిల్‌స్వామి ఆధ్వర్యంలో శాంతి హోమం అనంతరం స్వామివారి కల్యాణాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. మహిళలు అమ్మవారికి వడిబియ్యం సమర్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గోదాసు శిరీషాపృథ్వీరాజ్, మాజీ ఎంపీటీసీ సాల్వేరు రోజా, వార్డుసభ్యులు లెంకల జ్యోతి, లవనం రాధిక, మిర్యాల ప్రమీల, నాయకులు రామిని రమేష్, గోదాసు భాస్కర్, బెక్కం మధు, సాల్వేరు లింగం, ప్రవీన్, పోతరాజు శంకరయ్య, ప్రభాకర్, బుర్ర రవీందర్, అముద లక్ష్మన్, కోట సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

పీఈటీ డిప్యుటేషన్ రద్దు చేయాలని నిరసన



పాఠశాల వద్ద నిరసన తెలుపుతున్న ఏఐవైఎఫ్ నాయకులు, విద్యార్థులు

వలిగొండ : మండలంలోని అరూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పీఈటీగా పనిచేస్తున్న మాధవి డిప్యుటేషన్‌ను ఖండిస్తూ బుధవారం పాఠశాల వద్ద ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆ సంఘం నాయకులు మాట్లాడుతూ పాఠశాల విద్యార్థులకు ఆటలు ఆడించేందుకు పీఈటీ లేకుండా చేయడం తగదన్నారు. వెంటనే డిప్యుటేషన్‌ను రద్దు చేసి పీఈటీ మాధవిని వెంటనే వెనక్కి రప్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు, విద్యార్థులు ఎల్లంకి మహేష్, విష్ణుమూర్తి, పల్లెర్ల నరసింహ, సుద్దాల సాయికుమార్, పాక మహేష్, రచ్చ శివ రాజు, మరి నరేష్, వల్లాల సతీష్ పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

రాంరెడ్డి దామోదర్ రెడ్డి నియామకంపై హర్షం

మోత్కూరు : కాంగ్రెస్ పార్టీ హాత్ సే హాత్ జోడో యాత్ర కమిటీ కన్వీనర్‌గా మాజీ మంత్రి, పార్టీ సీనియర్ నాయకుడు రాంరెడ్డి దామోదరరెడ్డిని నియమించడం పట్ల పలువురు కాంగ్రెస్ నాయకులు బుధవారం హర్షం వ్యక్తం చేశారు. హర్షం వ్యక్తం చేసిన వారిలో కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మలిపెద్ది మల్లారెడ్డి, పురుగుల నర్సింహ, సురేష్, గుండు శ్రీను, సంతోష్, గణేష్ పాల్గొన్నారు.

ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిని కలిసిన నాయకులు

మోత్కూరు : మండలానికి చెందిన పలువురు మైనార్టీ నాయకులు బుధవారం ఎంపీ కోమటి రెడ్డి వెంకట్ రెడ్డిని హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో కలిశారు. ఈ సందర్భంగా మున్సిపల్ కేంద్రంలోని ఈద్గా నిర్మాణం కోసం రూ.2.50 లక్షలు మంజూరు చేస్తానని ఎంపీ కోమటిరెడ్డి హామీ ఇచ్చారు. తక్షణ సాయం కింద రూ.50 వేలను అందజేశారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ సంఘం నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి సమీర్, మహ్మద్‌అలీ, ఖాజా, ఖాసీం, జానీ, ఖలీల్, జావేద్ పాల్గొన్నారు.

సీఎం, మంత్రి, ఎమ్మెల్యే చిత్రపటాలకు పాలాభిషేకం

భువనగిరిటౌన్ : మండలంలోని బస్వాపురం గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయడంపై హర్షం వ్యక్తం చేస్తూ స్థానిక బీఆర్‌ఎస్ నాయకులు బుధవారం సీఎం కేసీఆర్, ఆరోగ్య శాఖమంత్రి హరీశ్ రావు, ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈకార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కస్తూరి మంజులశ్రీశైలం, కస్తూరి పాండు, రామచంద్రయ్య, సత్యనారాయణ పాల్గొన్నారు.

దళితులందరికీ దళితబంధు ఇవ్వాలి

భువనగిరిటౌన్ : దళితులందరికీ దళితబంధు ఇవ్వాలని కోరుతూ కేవీపీఎస్ ఆధ్వర్యంలో బుధవారం కలెక్టరేట్ కార్యాలయం ఏఓ. నాగేశ్వరచారికి వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు అన్నంపట్ల కృష్ణ, ముత్యాలు, కోట కిష్టయ్య, యాదయ్య,కృష్ణ, రాజేశ్ పాల్గొన్నారు.

నిధులు కేటాయించాలని వినతి

యాదగిరిగుట్ట: మున్సిపల్ పరిధిలోని 12వ వార్డులో పెండింగ్‌లో ఉన్న పనులకు నిధులు కేటాయించాలని కోరుతూ ఆ వార్డు కౌన్సిలర్ బబ్బూరి మౌనిక శ్రీధర్ బుధవారం మున్సిపల్ చైర్‌పర్సన్ ఎరుకల సుధా, కమిషనర్ శ్రావణ్‌కుమార్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. పట్టణంలోని లోటస్ టెంపుల్‌కు వెళ్లేదారిలో అండర్‌గ్రౌండ్ డ్రెయినేజీ పనులు అసంపూర్తిగా నిలిచాయని వినతిపత్రంలో పేర్కొన్నారు.

సస్యరక్షణ చర్యలు పాటించాలి

రాజాపేట: వరిసాగులో రైతులు సస్యరక్షణ చర్యలు పాటించాలని మండల వ్యవసాయాధికారిని మాధవి అన్నారు. బుధవారం మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లోని రైతులకు వరిపైరులో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు.

ఆకట్టుకున్న సైన్స్ ఫెయిర్

బీబీనగర్: మండల కేంద్రంలోని కిడ్స్ కింగ్ డమ్ గ్రామర్ హైస్కూల్‌లో బుధవారం నిర్వహించిన వారం సైన్స్ ఫెయిర్ పలువురిని ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో ఎంఈఓ నాగవర్ధనరెడ్డి, పాఠశాల కరస్పాండెంట్ మధుసూదనరెడ్డి, ప్రిన్సిపల్ భవాని తదితరులు పాల్గొన్నారు.

అనుమతులు ఇవ్వాలని వినతి

వలిగొండ : మండలంలోని వర్కట్‌పల్లిలోని 212 సర్వే నంబర్‌లో ఇళ్ల నిర్మించుకునేందుకు అనుమతులు ఇవ్వాలని కోరుతూ గ్రామానికి చెందిన పలువురు దళితులు బుధవారం ఎంపీడీఓ గీతారెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మీసాల లచ్చయ్య, మీసాల యాదయ్య, మీసాల మైసయ్య, మీసాల నాగయ్య, మీసాల శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

నిధులు, ఖర్చుల వివరాలు ఇవ్వాలని..

యాదగిరిగుట్ట రూరల్: 2019 సంవత్సరం నుంచి ఇప్పటి వరకు గల పంచాయతీకి వచ్చిన నిధులు, ఖర్చులకు సంబంధించిన పూర్తి వివరాలు ఇవ్వాలని కోరుతూ మహబూబ్‌పేట గ్రామానికి చెందిన పలువురు గ్రామస్తులు బుధవారం ఎంపీఓ చంద్రశేఖర్ కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో వర్లకొండ కిరణ్ కుమార్ గౌడ్, పీపీసీఎస్ డైరెక్టర్ ఆరె రమేష్ తదితరులు పాల్గొన్నారు.

బస్సులు పునరుద్ధరించాలని వినతి

గుండాల : మండలంలోని వస్తాకొండూర్, గంగాపురం, మాసాన్‌పల్లి గ్రామాలకు రాత్రి సమయంలో బస్సులను పునరుద్ధరించాలని కోరుతూ వైస్ ఎంపీపీ మహేశ్వరం మహేందర్‌రెడ్డి బుధవారం యాదగిరిగుట్ట డీఎం శ్రీనివాస్‌కు వినతి పత్రం అందజేశారు. ఆయన వెంట వంగాల సర్పంచ్ పాల అబ్బులు, పూర్ణచంద్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

బీజేపీ బలోపేతానికి కృషిచేయాలి

గుండాల : బీజేపీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషిచేయాలని ఆ పార్టీ రాష్ట్ర నాయకుడు పడాల శ్రీనివాస్ అన్నారు. మండలంలోని మరిపడిగ గ్రామానికి చెందిన వివిధ పార్టీలకు చెందిన యువకులు బుధవారం బీజేపీలో చేరారు. వారికి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల అధ్యక్షుడు మరాటి బీరప్ప, బీజేవైఎం మండల అధ్యక్షుడు దివాకర్ రెడ్డి, గూడెపు యాకన్న, సింగారపు రాజు, మదన్‌మోహన్‌రెడ్డి, చంద్రశేఖర్, రమేష్ పాల్గొన్నారు.

విధుల్లో చేరిన ఎంపీడీఓ

మోత్కూరు : మోత్కూరు ఎంపీడీఓ పోరెడ్డి మనోహర్‌రెడ్డి బుధవారం తిరిగి విధుల్లో చేరారు. సెలవుపై వెళ్లిన ఆయన బుధవారం జిల్లా పరిషత్ కార్యాలయంలో రిపోర్టు చేసి మోత్కూరు మండల పరిషత్ కార్యాలయంలో తిరిగి విధుల్లో జాయిన్ అయ్యారు.

ఆర్థికసాయం అందజేత

ఆత్మకూరు(ఎం): మండలంలోని కొరటికల్‌లో కుమ్మరికుంట్ల మల్లయ్య ఇంటి నిర్మాణం కోసం టీపీసీసీ ప్రధాన కార్యదర్శి బీర్ల అయిలయ్య సమకూర్చిన రూ.లక్ష ఆర్థికసాయాన్ని బుధవారం ఎంపీపీ తండ మంగమ్మశ్రీశైలం, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు యాస లక్ష్మారెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో అనంతరెడ్డి, బత్తిని ఉప్పలయ్య, మామిడి నర్సిరెడ్డి, స్వామి, దశరథరెడ్డి పాల్గొన్నారు.

భువనగిరి : మండలంలోని ఎర్రంబెల్లి గ్రామానికి చెందిన పెద్దింటి బక్కమ్మ(88) బుధవారం అనారోగ్యంతో మృతి చెందింది. చందుపట్ల పీఏసీఎస్ డివిడెండ్ నిధి నుంచి మృతిరాలి కుటుంబానికి సంఘం చైర్మన్ మందడి లక్ష్మీనర్సింహా రెడ్డి రూ. 30 వేల ఆర్థికసాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎలిమినేటి మల్లారెడ్డి, డైరెక్టర్లు మధుసూదనరెడ్డి, శంకరయ్య, వెంకటరెడ్డి, సాజన్య, నర్సింహా, రాములు, హనీఫ్ పాల్గొన్నారు.

ప్రతిఒక్కరూ ఓటు హక్కు కలిగి ఉండాలి



గుండాల : అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్న రెవెన్యూ అధికారులు, సిబ్బంది



భూదాన్‌పోచంపల్లి : అవగాహన ర్యాలీలో పాల్గొన్న ప్రభుత్వ కళాశాల విద్యార్థులు



రాజాపేట : ప్రతిజ్ఞ చేస్తున్న అధికారులు, ప్రజా ప్రతినిధులు



మోత్కూరు : ప్రతిజ్ఞ చేస్తున్న విద్యార్థులు

భువనగిరి : పద్దెనిమిదేళ్లు నిండిన ప్రతిఒక్కరూ ఓటు హక్కు కలిగి ఉండాలని వైఎస్సార్ టీపీ జిల్లా అధ్యక్షుడు మహమ్మద్ అతహార్ అన్నారు. బుధవారం పట్టణంలోని ఎస్ఎస్ఆర్ ఒకేషనల్ జూనియర్ కళాశాలలో వైఎస్సార్ తెలంగాణ పార్టీ ఆధ్వర్యంలో జాతీయ ఓటరు దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ఓటు హక్కుపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌టీపీ విద్యార్థి విభాగం నాయకుడు నితిన్ నాయకులు షకీల్, రాకేష్, వాహేద్,, గని, సోహైల్, అసద్ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఓటరు దినోత్సవం

ఆలేరురూరల్ : పట్టణ కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జాతీయ ఓటరు దినోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సదర్భంగా విద్యార్థులకు ఓటు హక్కుపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ రామకృష్ణ, ప్రధానోపాధ్యాయులు నారాయణ, ఉపాధ్యాయులు సోమరాజు పాల్గొన్నారు.

మోత్కూరు : ప్రజాస్వామ్యంలో ఓటే వజ్రాయుధమని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఇన్‌చార్జ్ ప్రిన్సిపల్ మల్లిఖార్జున్ అన్నారు. బుధవారం జాతీయ ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకుని విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ కదారు నర్సింహ రెడ్డి, లెక్చరర్లు పరశురాములు, శ్యాం, లింగస్వామి, సతీష్, విజయలక్ష్మి, సుజాత, లావణ్య పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి : ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ వీరాబాయి అన్నారు. బుధవారం జాతీయ ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకొని పట్టణ కేంద్రంలో నూతన ఓటర్లకు గుర్తింపు కార్డులను అందజేశారు. అనంతరం వారిచే సామూహిక ప్రతిజ్ఞ చేయించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆధ్వర్యంలో ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకుని విద్యార్థులచే అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ మమత, ఆర్ఐ వెంకట్‌రెడ్డి, కళాశాల ప్రిన్సిపల్ కోట విజయభాస్కర్‌రెడ్డి, ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్‌రెడ్డి, అధ్యాపకులు పాల్గొన్నారు.

రాజాపేట: ప్రతిఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని తహసీల్దార్ రవికుమార్, సర్పంచ్ ఆడెపు ఈశ్వరమ్మ శ్రీశైలం, ఎంపీటీసీ దాచేపల్లి రాజు అన్నారు. బుధవారం జాతీయ ఓటరు దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు సామూహిక ప్రతిజ్ఞ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలువురు వార్డు సభ్యులు, వీఆర్ఏలు, యువకులు తదితరులున్నారు.

అడ్డగూడూరు: ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీఓ చంద్రమౌళి అన్నారు. మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో బుధవారం జాతీయ ఓటరు దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు, ఓటర్లు ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ ప్రేమలత, ఏపీఎం రవీందర్ పాల్గొన్నారు.

సంస్థాన్ నారాయణపురం : ఓటు వజ్రాయుధమని తహసీల్దార్ శ్రీనివాస్‌రాజు అన్నారు. బుధవారం తహసీల్దార్ కార్యాలయంలో జాతీయ ఓటరు దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డీటీ పల్లవిరెడ్డి, కవిత, నగేష్, శ్రీశైలం, వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

రామన్నపేట : ప్రతిఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఎంపీపీ కన్నెబోయిన జ్యోతి, తహసీల్దార్ ఆంజనేయులు, సర్పంచ్‌లు గోదాసు శిరీషాపృథ్వీరాజ్, పిట్ట క్రిష్ణారెడ్డి అన్నారు. మండలవ్యాప్తంగా బుధవారం జాతీయ ఓటరు దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఓటర్లతో ప్రతిజ్ఞ చేయించారు. అదేవిధంగా ప్రభుత్వ డిగ్రీ, జూనియర్ కళాశాలల్లో జాతీయ ఓటరు దినోత్సవాన్ని నిర్వహించి విద్యార్థులకు ఓటు హక్కుపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రధానాచార్యులు డాక్టర్ బెల్లి యాదయ్య, బుంగ సంజీవ, వైస్‌ప్రిన్సిపాల్ శ్రీనివాస్ అధ్యాపకులు మధు ధర్మపురి, ఇందిర, ముక్తా, కిషన్, బీఎల్ఓలు జానకి, ఇందిర, భారతి, గురుకు లలిత, మేడి లలిత, సువర్ణ, మణెమ్మ తదితరులు పాల్గొన్నారు.

వలిగొండ : ప్రజాస్వామ్యంలో ఓటు వజ్రాయుధం అని తహసీల్దార్ గణేశ్ నాయక్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో జాతీయ ఓటరు దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు మహ్మద్ అలీ, ఆర్ఐ రాజేశ్వర్, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, ఉపసర్పంచ్ మత్స్యగిరి, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

గుండాల : మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం జాతీయ ఓటరు దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. పద్దెనిమిదేళ్లు దాటిన ప్రతిఒక్కరూ ఓటుహక్కు వినియోగించుకోవాలన్నారు. అనంతరం కార్యక్రమంలో తహసీల్దార్ జ్యోతి, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఐతరాజు గిరివర్ధన్, ఎంఆర్ఐ వెంకటేశ్వర్లు, ఎస్ఎంసీ చైర్మన్ అబ్బాస్ తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం): మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో బుధవారం జాతీయ ఓటరు దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ఎం. జయమ్మ, డిప్యూటీ తహసీల్దార్ జయలక్ష్మి, సీనియర్ అసిస్టెంట్ పాండు, ఆర్ఐ చిప్పలపల్లి యాదగిరి, వనం రమేష్ తదితరులు పాల్గొన్నారు.

పంట రుణాలను రెన్యూవల్ చేసుకోవాలి




సమావేశంలో మాట్లాడుతున్న అశోక్‌రెడ్డి

మోత్కూరు : రైతులు తమ పంట రుణాలను రెన్యూవల్ చేసుకోవాలని మోత్కూరు రైతు సేవా సహకార సంఘం అధ్యక్షుడు కంచర్ల అశోక్‌రెడ్డి అన్నారు. మోత్కూరు రైతు సేవా సహకార సంఘం 15వ సంఘం కార్యవర్గ సమావేశాన్ని సోమవారం స్థానిక కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంఘంలో గత కొన్ని సంవత్సరాలుగా దీర్ఘకాలిక అప్పులు పొందిన రైతులు అప్పులు చెల్లించనందున వారికి లీగల్ నోటీసులు జారీ చేశామన్నారు. పంట రుణాలు, దీర్ఘకాలిక రుణాలు, చిరు వ్యాపారుల రుణాలు, ద్విచక్ర వాహనాల రుణాలు పొందిన వారు నిర్ణీతించిన కాల పరిమితితో అప్పులు చెల్లించి సంఘం అభివృద్ధికి తోడ్పడాలన్నారు. కమర్షియల్ కాంప్లెక్స్, సంఘ కార్యాలయం భవనం, గోదాం నిర్మాణం చేయాలని సమావేశంలో తీర్మానించారు. సమావేశంలో సీఈఓ కె.వరలక్ష్మి, వైస్ చైర్మన్ పేలపూడి వెంకటేశ్వర్లు, డైరెక్టర్లు జి.లక్ష్మీనర్సింహ రెడ్డి, సామ పద్మారెడ్డి, మల్లయ్య, జిట్ట లక్ష్మయ్య, బండ పద్మ, రాములు, ముత్తయ్య పాల్గొన్నారు.

కొనసాగుతున్న విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవాలు

భువనగిరి : పట్టణంలోని అంబేడ్కర్‌నగర్‌లో శ్రీ త్రి శక్తి మహా గాయత్రి దేవి విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవాలు బుధవారం కొనసాగాయి. శంకరాచార్య మహాసంస్థానం పీఠాధీశ్వరులు విద్యాశంకర్ భారతి స్వామి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేశారు. కార్యాక్రమంలో ధ్యాన్‌ప్రస్థమ్ వ్యవస్థాపకులు గురూజీ, గాయత్రి ట్రస్ట్ సభ్యులు చందుపట్ల వెంకటేశ్వర్‌రావు, డాక్టర్ రాధాకృష్ణమూర్తి, కేఆర్ భాస్కర్‌రావు, సంపత్, జయప్రకాష్‌రావు, శ్యాంసుందర్ తదితరులు పాల్గొన్నారు.

డబుల్ ఇంజన్ ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యం




డైరీ ఆవిష్కరిస్తున్న నాయకులు

ఆత్మకూరు(ఎం): డబుల్ ఇంజన్ ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యమని బీజేపీ రాష్ట్ర నాయకుడు నూదగాని హరిశంకర్ గౌడ్ అన్నారు. బీజేపీ మండల శాఖ ఆధ్వర్యంలో రూపొందించిన క్యాలెండర్, డైరీని బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం కేసీఆర్ బీఆర్‌ఎస్ పేరుతో ఎన్ని జిమ్మిక్కులు చేసిన తెలంగాణ ప్రజలు నమ్మరన్నారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకుడు వట్టిపెల్లి శ్రీనివాసగౌడ్, గజరాజు కాశీనాథ్, కుమరస్వామి, రవీందర్, వెంకటయ్య, శివలింగం, బాలనర్సయ్య పాల్గొన్నారు.

బీజేపీ జెండా ఎగరాలి

తుర్కపల్లి : వచ్చే ఎన్నికల్లో నియోజకవర్గ గడ్డపై బీజేపీ జెండా ఎగరాలని స్టేషన్ గనపూర్ పాలక్ వట్టిపల్లి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. మండల కేంద్రంలో బుధవారం నిర్వహించిన బీజేపీ ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు లక్ష్మీనారాయణ, రాజు గౌడ్, సైదులు, శ్రీని వాస్, నరసింహులు, రమేష్ నాయక్ పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

బీబీనగర్: బీబీనగర్ జిల్లా పరిషత్ పాఠశాలకు చెందిన 1981–82 బ్యాచ్ పూర్వ విద్యార్థులు బుధవారం ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు కొలను దేవేందర్‌రెడ్డి, సత్యనారాయణ, బాలయ్య, సురేందర్‌రెడ్డి, జ్యోతి, బాలమణి, రమాదేవి, బాలేష్, అంజనేయులు, శ్రీనివాస్ పలువురు పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.